NACO

APSACS

# టి.ఐ. కార్యకలాపాల పై కరదీపిక

కండోము ప్రమోషన్

బిహేవియర్ చేంజ్ కమ్యూనికేషన్




మేనేజ్‌మెంట్ ఆఫ్ యస్.టి.ఐ

రిఫరల్స్ & లింకేజస్

ఎనేబ్లింగ్ ఎన్విరాన్‌మెంట్

కమ్యూనిటి మొబిలైజేషన్

RAMK · HCHW · HARD · AASHRAY · SURAKSHA Society · DARPAN FOUNDATION

# HIV/AIDS


| | | |
|---|---|---|
| **H** | హ్యూమన్ | - మనిషి |
| **I** | ఇమ్యూనో డెఫిషెన్సీ | - వ్యాధి నిరోధక శక్తి తగ్గుట |
| **V** | వైరస్ | - క్రిమి |

### హెచ్.ఐ.వి. అంటే ఏమిటి?

ఇది ఒక వైరస్. రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది.

## హెచ్.ఐ.వి ఎలా వస్తుంది?

## నాలుగు మార్గాల ద్వారా



కలుషితమైన సిరంజిలు ఒకరికి ఉపయోగించిన ఇంజక్షన్ సూదులను, సిరంజిలను మరొకరికిఉపయోగించుట ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ముఖ్యంగా ఇంజక్షన్ ద్వారా మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, ఒకే సిరంజిని ఒకరి కన్నా ఎక్కువ మంది ఉపయోగించుట ద్వారా హెచ్.ఐ.వి ఒకరి నుండి మరొరికి వ్యాప్తి చెందుతుంది.

| | | |
|---|---|---|
| **A** | అక్వైర్డ్ | -పొందబడిన |
| **I** | ఇమ్యూనో | -వ్యాధినిరోధక |
| **D** | డెఫిషెన్సీ | -శక్తి తగ్గటం |
| **S** | సిండ్రోమ్ | -కొన్ని వ్యాధుల సమూహం |

### ఎయిడ్స్ అంటే ఏమిటి?

హెచ్.ఐ.వి. కారణంగా రోగనిరోధక శక్తి తగ్గి ఎడతెగని జ్వరం, దగ్గు, విరోచనాలు, చర్మ వ్యాధులు సంక్రమిస్తాయి. ఇలాంటి అవకాశపు వ్యాధులు తీవ్రస్థాయికి చేరుకున్న దశని ఎయిడ్స్ అంటారు.




కలుషితమైన రక్తం ఎక్కించడం ద్వారా అనగా రక్తం శరీరములోని ఎక్కించే ముందు 5 రకాల పరీక్షలు నిర్వహిస్తారు. అవి మలేరియా, సిఫిలిస్, HIV, HBSAG, HCVఈ పరీక్షలు చేయని రక్తంలో పై వ్యాధులకు సంబంధించిన వైరస్ ఉండవచ్చు



హెచ్.ఐ.వి సోకిన తల్లి నుండి బిడ్డకు

హెచ్.ఐ.వి వైరస్ శరీర ద్రవాలు అనగా రక్తం, లైంగిక ద్రవాలు మొదలైన వాటిలో ఉంటుంది. కావున గర్భవతి అయిన తల్లి నుండి పుట్టబోయే పిల్లలకు ఈ వ్యాధి సోకుతుంది.



అసురక్షిత సంభోగం వలన

ప్రపంచంలో ఎక్కువ శాతం హెచ్.ఐ.వి వ్యాప్తికి లైంగిక మార్గమే కారణం. ఎందుకనగా లైంగిక సంపర్కంలో శారీరక ద్రవాల మార్పిడి జరుగుతుంది. కనుక సురక్షితం కాని సంభోగం (అనగా కండోము లేకుండా జరిగే లైంగిక చర్య) ద్వారా ఏ సమయములోనైనా హెచ్.ఐ.వి సోకవచ్చు. అందువల్ల ఒక వ్యక్తి పలువురు భాగస్వాములతో సంభోగించినా లేదా సురక్షితం కాని సంభోగ పద్ధతులు అవలంబించినా ఈ వైరస్ సంక్రమించే ప్రమాదం అధికంగా ఉంటుంది.

## AIDS లక్షణాలు


దీర్ఘకాల జ్వరం

దీర్ఘకాల విరోచనాలు

చర్మవ్యాధులు

ఎడతెగని దగ్గు

# హెచ్.ఐ.వి ఎలా రాదు?



దోమ కాటు వలన



కలిసి పని
చేయడం వలన



ఉమ్మడి మరుగుదొడ్లు
వాడుట వలన



షేక్ హాండ్ ఇవ్వడం వలన




సాధారణ ముద్దు వలన



కలిసి భోజనం చేయుట వలన








హెచ్.ఐ.వి వ్యాధి గ్రస్తులు వాడిన వస్తువులు వాడినాకాని ఈ వ్యాధి వ్యాప్తి చెందదు.
(సెల్‌ఫోను, భోజనప్లేటులు, గ్లాసులు మరియు దుస్తులు)





HIV వ్యాధిని రక్తపరీక్ష ద్వారా మాత్రమే గుర్తించుట జరుగుతుంది


HIV వ్యాధికి సంబంధించిన వైరస్ మానవ శరీరములోనికి ప్రవేశించిన తరువాత 6 వారాల నుండి 6 నెలలకు రక్త పరీక్ష ద్వారా గుర్తించవచ్చును. రక్తంలో ఉన్న హెచ్.ఐ.వి యాంటీబాడీలు (వైరస్‌ను కనిపెట్టే ఒక తరహా ప్రొటీనులు) రక్తపరీక్ష ద్వారా కనిపెట్టే స్థాయికి చేరుకోవాలంటే 6 వారాల సమయం కావాలి. దీనినే విండోపీరియడ్ అంటారు.




అందువల్ల హెచ్.ఐ.వి ఉందేమో అని అనుమానం ఉన్నవారు 6 నెలల వ్యవధిలో 3 నెలల తేడాతో రెండుసార్లు హెచ్.ఐ.వి పరీక్ష చేయించుకోవాలి. 6 నెలల తర్వాత పరీక్ష ఫలితము నెగిటివ్ వచ్చిన యెడల, ఆ వ్యక్తికి హెచ్.ఐ.వి. లేదని నిర్ధారిస్తారు.




HIV కలిగిన వ్యక్తికి వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోవుట వలన టి.బి., మలేరియా, STI మరియు వైరల్ జ్వరము వంటి అవకాశవాద వ్యాధులు వచ్చే అవకాశము కలదు.



HIV వ్యాధికి చికిత్స లేదు. కాని ఈ వ్యాధిని అదుపు చేయుటకు మరియు వ్యాధి గ్రస్తుని జీవిత కాలమును పెంచుటకు ART (యాంటీ రెట్రో వైరల్ థెరఫీ) అన్ని జిల్లా మరియు గుర్తించబడిన ప్రభుత్వ ఆసుపత్రులలో కలదు. ఇక్కడ కౌన్సిలింగ్ మరియు ఇతర వైద్యసేవలు ఉచితంగా లభించును.



క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా మరియు మంచి పౌష్టికాహారం తీసుకొనుట ద్వారా ఈ వ్యాధిని అదుపు చేయవచ్చును.

# హెచ్.ఐ.వి ఎలా నివారించవచ్చు

AASHRAY

1. ఎ.బి.సి. సిద్ధాంతము ప్రాముఖ్యతను తరుచూ ప్రస్తావిస్తూ ఉండాలి.

   ఎ- పెళ్ళికి ముందు లైంగిక సంపర్కానికి దూరంగా వుండడం.

   బి- జీవిత భాగస్వామితో నమ్మకమైన దాంపత్య జీవితం కలిగి ఉండడం.

   పై రెండు సాధ్యం కానప్పుడు

   సి- సంభోగంలో పాల్గొనే ప్రతిసారి సరైన పద్ధతిలో తప్పనిసరిగా కండోమ్ వాడటం.

2. వ్యాధులకు సరైన చికిత్స తీసుకోవడం ద్వారా హెచ్.ఐ.విని నివారించవచ్చు.

3. ఎల్లప్పుడు కొత్త సూదులు, సిరంజిలు వాడవలెను.

4. ఎల్లప్పుడు పరీక్షించిన రక్తాన్ని ప్రభుత్వ ఆమోదిత రక్తనిధి కేంద్రాలనుండి తెచ్చిన రక్తమును చికిత్సకు ఉపయోగించాలి.

5. ప్రసవ సమయంలో తల్లి, బిడ్డలకు సరైన సమయంలో నెవరపిన్ ఇప్పించాలి.

6. గర్భిణి స్త్రీలు 3వ నెలలో హెచ్.ఐ.వి పరీక్ష చేయించుకోవాలి.


   ఇది అన్ని ఐ.సి.టి.సి, పి.పి.టి.సి.టి. సెంటర్లలో ఉచితంగా లభించును

# సుఖవ్యాధులు


అరక్షిత లైంగిక చర్యల ద్వారా వచ్చు వ్యాధులను సుఖవ్యాధులు అంటారు. అవి రెండు రకాలు.

**కంటికి కనిపించేవి :** జననాంగాలపై పొక్కులు, గడ్డలు ద్వారా వాపు, కురుపులు, మూత్ర విసర్జనలో మంట, నొప్పి వుండటం, దుర్వాసనతో కూడిన తెల్లబట్ట, అంగం నుండి చీము రసి కారడం.

**కంటికి కనిపించని వ్యాధులు :** సిఫిలిస్, పొత్తికడుపులో నొప్పి, క్లమిడియా, గనేరియా మొదలైనవి. వీటిని స్పెక్యులమ్ మరియు ప్రోక్టొస్కోపి పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చు.




**యోని ద్వారా సెక్స్:** కండోమ్ లేకుండా సెక్స్ చేయడం ద్వారా జననాంగాలకు సుఖవ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.
సుఖవ్యాధులు ఉన్న వారికి హెచ్.ఐ.వి. వచ్చే ప్రమాదం పది రెట్లు ఎక్కువ.
అందువలన తప్పని సరిగా ప్రతి సంభోగంలోను కండోము వాడవలెను.



**నోటి ద్వారా సెక్స్**

నోటి ద్వారా సెక్స్ చేయుపద్ధతిని ఓరల్ సెక్స్ అంటారు.
ఎదుటి వారి నోటిలో ఇన్‌ఫెక్షన్ ఏమైన ఉన్నట్లయితే వారికి సుఖ వ్యాధులు, హెచ్.ఐ.వి వచ్చే ప్రమాదము వుంది. కావున ఓరల్ సెక్స్‌లో కండోమ్ కరెక్టుగా, ఖచ్చితంగా ఉపయోగించాలి.





## గుదము ద్వారా సెక్స్


గుదము అనేది సుతిమెత్తని భాగము


గుదము ద్వారా అంగప్రవేశము చేయునపుడు వెనుక భాగము బిగుతుగా, నొప్పిగా ఉంటుంది. రాపిడి వల్ల గుద భాగము చిట్లే అవకాశము ఉంది.

ప్రతి ఎన్‌కౌంటర్‌లో ఖచ్చితంగా, కరెక్టుగా కండోమ్ వాడాలి.

గుదభాగము ద్వారా సెక్సులో పాల్గొన్నపుడు లూబ్రికెంటును వాడాలి.


## సుఖ వ్యాధుల లక్షణాలు






జననాంగాలపై పుండ్లు


సుఖవ్యాధులకు చికిత్స కలదు. ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స చేయించుకుంటే వ్యాధులు పూర్తిగా నయమవుతాయి.



తెల్లబట్ట, క్లమెడియా యోనిలో నుండి పసుపురంగులో దుర్వాసనతో కూడిన స్రావాలు వచ్చుట. దీనిని వి.సి.డి అంటారు.




నోటిలోపల పుండ్లు, కురుపులు




పొత్తికడుపులో నొప్పి

లైంగిక సంభోగం జరుగుతున్నపుడు, తరువాత పొత్తికడుపులో నొప్పి వచ్చుట. దీనిని ఎల్.ఏ.పి. అంటారు.



జననాంగాలపై కురుపులు, పుండ్లు చీము కారుట




వృషణాల వాపు



STI/RTI కౌన్సిలింగ్



యోని అంతర్భాగాల పరీక్ష




భాగస్వామి చికిత్స

అంతర్భాగాల పరీక్ష ద్వారా సుఖవ్యాధులు ఏ దశలో వున్నాయో తెలుస్తాయి. అంతర్భాగాల పరీక్ష వలన కంటికి కనిపంచని వ్యాధులు ఏమైన వున్నట్లయితే తెలుస్తాయి.

ప్రతి 3 నెలలకు ఒకసారి రెగ్యులర్ మెడికల్ చెకప్‌ను (ఆర్.ఎమ్.సి) చేయించుకొనుట ద్వారా కె.పి యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుస్తుంది

సొంత వైద్యము, నాటు వైద్యము చేయకూడదు.
సోడ, నిమ్మకాయ, యాసిడ్ మొదలైనవి ఉపయోగించరాదు.





సుఖవ్యాధులను కండోమ్ వాడటం ద్వారా నివారించవచ్చు.

.

సుఖ వ్యాధలకు చికిత్స తీసుకొను నపుడు తప్పని సరిగా భాగస్వామికి కూడా చికిత్స చేయించాలి.

# కండోము



మగవారి కండోము

1. కండోము అతి సున్నితమైన రబ్బరు తొడుగు

2. కండోము వాడడం వల్ల సుఖవ్యాధులు, హెచ్.ఐ.వి / ఎయిడ్స్,

అవాంచిత గర్భం నుండి రక్షణ కలుగుతుంది.

3. కండోము వాడడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు



ఆడవారి కండోము


4. మగవారు కండోమ్ వాడని సమయంలో ఆడవారు ఫిమేల్ కండోమ్

వాడవచ్చును


5. ప్రతి ఎన్‌కౌంటర్‌లో ఖచ్చితంగా, కరెక్టుగా కండోము వాడాలి.

6. ఒకసారి వాడిన కండోము మరలా వాడకూడదు.


# కండోము ఉపయోగించే విధానం



కండోము ప్యాకెట్‌పై ఎక్స్‌పైరీ డేట్ చూసి
గోరు తగలకుండా పాకెట్ చించాలి




కండోము సరిగా ఉందో
లేదో చూడాలి




కండోము చివర్న పట్టుకుంటూ
పురుషాంగానికి నెమ్మదిగా తొడగండి



రెండవ చేతితో కండోము
యొక్క రింగును జరుపుతూ
ముందుకు జరపండి.




అంగమునకు పూర్తిగా ఎక్కించండి




కండోము అంగమునకు
పూర్తిగా తొడిగిన తర్వాత
అంగప్రవేశము చేయవలెను



సంభోగము అయిన తరువాత
వీర్యము ఎక్కడా చిందకుండా,
కారిపోకుండా జాగ్రత్తగా కండోము
తీసివేయండి.



కండోమును ముడివేసి
పేపరులో చుట్టవలెను.




కండోమును డస్టుబిన్‌లో కాని,
మురికి కాలువలో కాని వేయవలెను



మరుగుదొడ్లలో వేయరాదు.

# కండోము వాడకంపై ఒప్పించే మార్గాలు



కండోము గురించి కెపి చెప్పినపుడు విటుడు కండోము వాడేందుకు ఒప్పకోకపోతే, నచ్చచెప్పాలి. ఫ్రీ కండోము, సోషల్ మార్కెటింగ్ కండోములను చూపించి వాడమని సూచించవలెను.




మా దగ్గరికి ఎంతో మంది తెలియని వారు వస్తుంటారు, మాకు ఉన్న ఏవైన వ్యాధులు మీకు కూడా రావచ్చు. కావున నీకేమైన అయితే నీ భార్య పిల్లలు భవిష్యత్తు ఏమవుతుందో ఆలోచించు అని సున్నితంగా చెప్పి ఒప్పించవలెను.



ఆడవారికి, మగవారికి ఎటువంటి సుఖవ్యాధులు వస్తాయో తెలియజేయవలెను. ఉదాహరణలు చెప్పవలెను.



చక్కగా సంభోగమునకు
సహకరిస్తానని చెప్పడం



విటుడు కండోము వాడుటకు ఒప్పుకుంటే
కండోము ధరించి సెక్స్‌లో పాల్గొనవలెను.




కండోము తొడగడానికి
సహకరిస్తానని చెప్పి,
కండోమును ఆమే తొడగడం




విటుడు కండోము వాడుటకు
ఒప్పుకోకపోతే. అతని డబ్బులు
వెనక్కి ఇచ్చి పంపివేయవలెను.

# కండోమ్ వాడకం పై అపోహాలు



**అపోహ-** డబుల్ కండోమ్ వాడితే ఎక్కువ రక్షణ

**సమాధానము-** చెప్పులో చెప్పు వేసుకుని నడవడం ఎలా సాధ్యం కాదో, అలాగే డబుల్ కండోము వేసుకుని సెక్స్ చేస్తే కండోము చిరిగిపోవడమో, లేదా యోని లోపలకు జారిపోవడమో జరిగే ప్రమాదము ఉంది.



**అపోహ-** కండోముకు రంధ్రాలు ఉంటాయి.


**సమాధానము-** కండోమును శాస్త్రీయముగా పరీక్షించిన తరువాతే మార్కెట్లోనికి పంపడం జరుగుతుంది. కావున కండోముకు రంధ్రాలు ఉండే అవకాశము లేదు.




**అపోహ-** కండోముకు నూనె, వాజిలిన్, గ్రీజు వంటివి వాడితే సునాయాసముగా అంగప్రవేశము చేయవచ్చు.

**సమాధానము-** కండోము శుద్ధమైన లూబ్రికేటెడ్ ఆయిల్‌తో ముందుగానే నింపబడి ఉంటుంది. కావున వేరే లూబ్రికేషన్, ఆయిల్ అవసరం లేదు. బయటి నూనెలు వాడడం వలన జననాంగాలలో ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది.


# కండోము వాడదగిన సందర్భాలు



యోని ద్వారా జరిగే సంభోగంలో



గుదము ద్వారా జరిగే సంభోగంలో



నోటి ద్వారా జరిగే సంభోగంలో

పై సందర్భాలన్నింటిలో కండోము వాడుట అనేది తప్పని సరిగా ఉండాలి. లేని యెడల హెచ్.ఐ.వి, యస్.టి.ఐ లు సంక్రమించే ప్రమాదం ఉంది.

# హింస



వీరి చేత కె.పిలు హింసకు గురయ్యే అవకాశము ఎక్కువగా కలదు.

1. రౌడీ, గూండా
2. త్రాగుబోతులు
3. పోలీసులు
4. డ్రైవర్లు
5. ఆరోగ్య సేవా సిబ్బంది
6. బిజినెస్ మాన్స్

తన ప్రమేయము లేకుండా బలవంతంగా మానసికంగా మరియు శారీరకముగా బాధపెట్టడాన్ని హింస అంటారు.

## సెక్సు వృత్తిలో ఉండే హింసలు

దౌర్జన్యంగా సెక్స్ చేయడం

సిగరేట్‌తో కాల్చడం

బ్లేడుతో కోయడం, కొరకడం, కొట్టడం, గ్రూపు సెక్స్ చేయడం


డబ్బులు ఇవ్వకుండా వుండటం.

కె.పి దగ్గర నుండి బలవంతంగా డబ్బులు లాక్కోవడం

కెపిలు డబ్బులు ఇవ్వని పక్షంలో, సెక్స్‌లో పాల్గొనని పక్షంలో వారి గురించి పోలీసులకుచెప్తానని బెదిరించడం.

రౌడీలు, బ్రోకర్లతో కొట్టించడం.

# సి.బి.వో. కార్యకలాపాలు




## సి.బి.వో. :-

కమ్యూనిటి సభ్యులు తమ సమస్యల పరిష్కారం కొరకు తామంతా ఒక సంఘంగా ఏర్పడి, తమ సమస్యలను తామే పరిష్కరించుకొనుటకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడిన సంఘమును (సి.బి.వో) కమ్యూనిటీ ఆధారిత సంస్థ అంటారు.


## ఉపయోగాలు

1. సి.బి.వో. లో చేరుట వలన సమస్యల పరిష్కారము జరుగును.
2. మనోధైర్యము కలుగును.
3. ఒక్కరిగా సాధించలేనిది కలిసి సాధిస్తారు.
4. సి.బి.వో లో సభ్యత్వం కలిగి ఉండుట వలన తమ హక్కులు, అవసరాలు తీర్చుకొనవచ్చును.
5. సి.బి.వో లో సభ్యత్వం పొందడం వలన ఆరోగ్యం, ఆనందం కలుగును.


# సోషల్ ఎన్టైటిల్మెంట్స్

ఒక దేశ పౌరులుగా హెచ్.ఆర్.జి లకు కనీస అవసరాలు అయిన ఓటరు గుర్తింపుకార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఇండ్ల పట్టాలు, వితంతు పెన్షన్ మొదలైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు హెచ్.ఆర్.జి లకు అందేలా చేయడం.

సమాజంలో అందరూ సమానంగా జీవించే హక్కును కలిగించుట.







# మద్యం మత్తులో తప్పటడుగు




లాలస ఒక అందమైన అమ్మాయి. ఒక విటుడితో బేరం కుదుర్చుకుంది.




ఇద్దరు కలిసి మద్యం సేవించడానికి కల్లు దుకాణంకు వెళ్ళి, మద్యం సేవించారు.




మద్యం సేవించడం అయిన తర్వాత, ఇద్దరు పక్కన ఉన్న గదిలోకి వెళ్ళారు.



దురదృష్టవశాత్తు ఆ విటుడికి హెచ్.ఐ.వి వుందని లాలసకి తెలియదు.
మద్యం మత్తులో ఉండి, అతనితో కండోము లేకుండానే సెక్స్‌లో పాల్గొంది.



హెచ్.ఐ.వి. క్రిమి



హెచ్.ఐ.వి. లాలసకి కూడా సంక్రమించింది.



లాలస ఆరోగ్యం క్షీణించడం జరిగింది. దాని కారణంగా తన పరిస్థితి గురించి ఆలోచనలో పడింది.



లాలస తన బాధని, పీర్ ఎడ్యుకేటర్ కస్తూరి తో పంచుకుంది.




కస్తూరి సలహా మేరకు ఐ.సి.టి.సి.కి వెళ్ళి పరీక్ష చేయించుకుంది. హెచ్.ఐ.వి పరీక్షలో లాలస యొక్క రిపోర్ట్ పాజిటివ్ గా రావడంతో ఎ.ఆర్.టి మందులను వాడమని డాక్టర్ సలహా ఇచ్చారు.



లాలస డాక్టర్ సలహా మేరకు మందులు క్రమం తప్పకుండా వాడుతూ తన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుంది.





లాలస స్నేహితురాలు మధురిమ ప్రతి ఎన్‌కౌంటర్‌లో కండోమ్ వాడిస్తూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంది.

# ఐ.సి.టి.సి. - అపోహలు - సమాధానాలు

ఐ.సి.టి.సి అంటే ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ సెంటర్

హెచ్.ఐ.వి. ఉన్నట్లయితే కేవలం రక్త పరీక్ష ద్వారానే తెలుస్తుంది.



ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలో సమైక్య సలహా మరియు పరీక్షా కేంద్రాలలో (ఐ.సి.టి.సి) ఈ రక్త పరీక్షలు ఉచితంగా చెయ్యబడతాయి. ఎవరైతే పరీక్ష చేయించుకుంటారో వారికే వివరాలు ఇవ్వబడతాయి.

ప్రతి కె.పి. క్రమం తప్పక 6 నెలలకు ఒకసారి రక్త పరీక్ష చేయించుకోవాలి.

### పి.పి.టి.సి.టి



గర్భిణీ స్త్రీలు తప్పకుండా హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోవాలి. హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు సోకకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నెవిరపిన్ అనే మందు ఇస్తారు.

హెచ్.ఐ.వితో జీవించే గర్భిణీ స్త్రీలు తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోని పి.పి.టి.సి.టి కేంద్రాన్ని సంప్రదించాలి.

**అపోహ:- ఐసిటిసిలలో చేయబడే పరీక్షలు నమ్మదగినవా?**

ఐసిటిసిలలో మూడు ఆంటిజన్‌లను ఉపయోగించి రక్త పరీక్షలు నిర్వహిస్తారు. మూడు పరీక్షలలోనూ నిర్ధారణ అయిన తరువాతే ఫలితాలను తెలియజేస్తారు. ఇక్కడ పూర్తి నాణ్యమైన కిట్లను ఉపయోగించడం జరుగుతుంది. పైగా సుశిక్షితులైన వైద్యులు, లాబ్ టెక్నీషియన్లు ఉంటారు. అందువలన ఈ పరీక్షా ఫలితాలు పూర్తిగా నమ్మదగినవి

**అపోహ:- హెచ్.ఐ.వి. టెస్ట్‌కు ఎక్కువ రక్తం తీస్తారు.**

హెచ్.ఐ.వి పరీక్ష కొరకు అతి తక్కువ రక్తాన్ని తీసుకుంటారు. రక్త పరీక్ష చేసి హెచ్.ఐ.వి వలన ఉత్పన్నమైన రోగనిరోధక శక్తి క్షీణతను గుర్తించి, హెచ్.ఐ.వి స్థితిని కనిపెడతారు.

**అపోహ:- ఐసిటిసికి వెళ్ళినప్పుడు ఇతరులకు మేము ఎందుకు ఇక్కడికి వచ్చామన్న అనుమానం వస్తుందేమో!**

ఐసిటిసిలు ప్రభుత్వ ఆస్పత్రులలోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ ఉంటాయి. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలు అనేక కారణాలవలన వస్తూ ఉంటారు. అందువలన ఇతరులకు ఎవరు అక్కడికి ఎందుకు వచ్చారు అనే విషయాలు తెలిసే అవకాశం లేదు.

**అపోహ:- ఐసిటిసిలలో ఎక్కువ ఆలస్యం అవుతుంది.**

ఐసిటిసి కేంద్రాలలో ఎవరికీ ఉద్దేశ్యపూర్వకంగా ఆలస్యం చేయరు. అయితే ప్రీ టెస్ట్ కౌన్సిలింగ్ ఒక్కొక్కరికి విడివిడిగా నిర్వహించాల్సి ఉండడం వలన కొంత సమయం కేటాయించవలసి ఉంటుంది. ఇంకొకరికి కౌన్సిలింగ్ జరిగే సమయానికి మీరు వెళ్ళినట్లైతే మీకు ఆలస్యం అయినట్లు అనిపించే అవకాశం ఉంది. మీ ఊరిలో ఆరోగ్య కార్యకర్తను గానీ ఆశా కార్యకర్తను గాని ముందుగా కలిసి టైం ఫిక్స్ చేసుకున్నట్లైతే ఆలస్యం జరిగే అవకాశం ఉండదు.

**అపోహ :- ఐసిటిసికి వెళ్ళినప్పుడు మమ్మల్ని సరిగ్గా చూస్తారా?**

ఉన్నత విద్య మరియు మానవత్వము కలిగిన వారినే ఇక్కడ సిబ్బందిగా నియమించడం జరుగుతుంది. ఇక్కడికి వచ్చేవారు ఎవరైనా వారికి ఇక్కడ సమానమైన గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఎలాంటి కారణాల ఆధారంగానైనా ఏవిధంగానైనా తేడాలు చూపించబడవు.

**అపోహ :- పరీక్షా ఫలితాలు ఖచ్చితంగా ఉంటాయా?**

మీరు ఈ ఐసిటిసి కేంద్రానికి వెళ్ళినప్పుడు ముందు మీకు ప్రీ టెస్ట్ కౌన్సిలింగ్ జరుపుతారు. తరువాత పరీక్ష చేయించుకొనడానికి మీ అనుమతిని అడుగుతారు. మీ అనుమతి ఉన్నప్పుడు మాత్రమే పరీక్ష చేస్తారు. పరీక్షకు మీ మీద ఎలాంటి వొత్తిడులూ ఉండవు.

అపోహ:- ఐసిటిసిలో డబ్బు అడుగుతారా?

ఐసిటిసిలో ఎటువంటి సేవలకూ డబ్బు చెల్లించనవసరం లేదు. ఇది ప్రభుత్వం అందించే ఉచిత సేవ.

అపోహ:- ఐసిటిసిలో ఉచిత మందులను ఎందుకు ఇవ్వడం లేదు?

ఐసిటిసి అనేది ఒక సలహా సంప్రదింపుల కొరకు నిర్వహించబడుతున్న సంస్థ. ఉచిత చికిత్సకు మీకు మార్గదర్శనం చేయడం జరుగుతుంది.

అపోహ:- పరీక్షల కొరకు చాలా రక్తాన్ని ఇవ్వవలసి వస్తుందేమోనని భయంగా ఉంది.

సుశిక్షితులైన మరియు అనుభవజ్ఞులైన సిబ్బంది పరీక్షలు నిర్వహించడానికి చాలా తక్కువ పరిమాణంలో రక్తాన్ని నొప్పి కలుగని రీతిలో తీసుకుంటారు. అందువలన భయపడవలసిన అవసరం లేదు.

అపోహ:- ఐసిటిసిలో సిబ్బంది మా గురించి ఇతరులకు తెలియజేయరని నమ్మకం ఏమిటి?

ఐసిటిసిలో పరీక్షలు చేయించుకుంటే ఆ ఫలితాలను మీకు తప్ప ఇతరులకు ఖచ్చితంగా తెలియపరచరు. అక్కడి కౌన్సిలర్లు ఉన్నతమైన శిక్షణ పొందిన వారైనందువలన గోప్యతను కాపాడుతారు. ఇది వారి వృత్తి పరమైన బాధ్యత. ఈ ఫలితాలను ఇతరులకు తెలియజేసినట్లైతే దాని వలన బాధితులు ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందన్నది వారికి తెలుసు.

(30)

# A.P.S.A.C.S, హైదరాబాద్ జిల్లా ఆరోగ్య సేవా సెంటర్లు

## ఐసిటిసి & పిపిటిసిటి సెంటర్లు

1. ఏరియా హాస్పిటల్ - గోల్కొండ ( ఐసిటిసి & పిపిటిసిటి)
2. ఏరియా హాస్పిటల్ - మలక్‌పేట ( ఐసిటిసి & పిపిటిసిటి)
3. ఏరియా హాస్పిటల్ - నాంపల్లి ( ఐసిటిసి & పిపిటిసిటి)
4. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ - బార్కస్
5. జిల్లా వైద్యాలయం - కింగ్‌కోఠి
6. జనరల్ హాస్పిటల్ - ఫీవర్ హాస్పిటల్ - నల్లకుంట
7. గాంధీ జనరల్ హాస్పిటల్ - హైదరాబాద్
8. సూరజ్‌భాన్ భవంతి భాయి హాస్పిటల్ - సుల్తాన్ బజార్
9. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ - హైదరాబాద్
10. గవర్నమెంట్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ - సుల్తాన్ బజార్
11. నీలోఫర్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ - హైదరాబాద్
12. గవర్నమెంట్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ - నయాపూల్
13. గవర్నమెంట్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ - అంబర్‌పేట్
14. గవర్నమెంట్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ - జంగమేట్
15. గవర్నమెంట్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ -లాలాపేట్
16. గవర్నమెంట్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ - పానీపుర
17. గవర్నమెంట్ మెటర్నిటీ సెంటర్ హాస్పిటల్ - శ్రీరాం నగర్
18. రెడ్ క్రాస్ హాస్పిటల్ - గడ్డి అన్నారం
19. వుడ్‌లాండ్స్ హాస్పిటల్స్ - బార్కత్‌పుర
20. సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ - దిల్‌సుఖ్‌నగర్
21. నిర్మల్ మెటర్నిటీ & జనరల్ హాస్పిటల్ - హైదరాబాద్
22. శైలజ నర్సింగ్ హోమ్, సికింద్రాబాద్
23. సుదర్శన్ మెటర్నిటీ & జనరల్ హాస్పిటల్ - ముషిరాబాద్
24. శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ - ముషిరాబాద్
25. వివేక్ హాస్పిటల్ - సైదాబాద్
26. చెస్ట్ హాస్పిటల్ - ఎర్రగడ్డ, హైదరాబాద్
27. మొబైల్ ఐసిటిసి - హైదరాబాద్
28. విజయ క్రిష్ణ నర్సింగ్ హోం, సనత్ నగర్
29. నిరీక్షణ, నారాయణగూడ, ఫోన్. 9989566962
30. ఫ్యామిలి ప్లానింగ్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ఫోన్. 040-23402994
31. ఎ.పి.యస్.ఆర్.టి.సి. హాస్పిటల్, తార్నక, హైదరాబాద్

# కమ్యూనిటీ కేర్ సెంటర్లు

| | | |
|---|---|---|
| 1. శివానంద రెహాబిలిటేషన్ హోం | హైదరాబాద్ | 040-23057679, 9848754135 |
| 2. డేర్ | హైదరాబాద్ | 9912103172 |

## ఎ.ఆర్.టి సెంటర్లు

| | | |
|---|---|---|
| 1. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ | అఫ్జల్‌గంజ్ | 866485336, 9676446284 |
| 2. జిల్లా హాస్పిటల్ | కింగ్‌కోఠి | 9391523332, 9989760958 |
| 3. నీలోఫర్ హాస్పిటల్ | హైదరాబాద్ | 9440969881, 9989655230 |
| 4. టి.బి. & చెస్ట్ హాస్పిటల్ | ఎర్రగడ్డ | 9393811271, 9246882836 |
| 5. గాంధీ జనరల్ హాస్పిటల్ | హైదరాబాద్ | 9440774974 |

## యస్.టి.ఐ. డి.యస్.ఆర్.సి ట్రీట్‌మెంట్ సెంటర్లు

| | | |
|---|---|---|
| 1. సిటి క్లినిక్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ | హైదరాబాద్ | 9246543848 |
| 2. సిటి క్లినిక్, గాంధీ జనరల్ హాస్పిటల్ | హైదరాబాద్ | 9391066104 |
| 3. సిటి క్లినిక్, ఏరియా హాస్పిటల్ | నాంపల్లి | 9294182720 |
| 4. సిటి క్లినిక్, ఏరియా హాస్పిటల్ | గోల్కొండ | 9440028283 |
| 5. సిటి క్లినిక్, ఏరియా హాస్పిటల్ | మలక్‌పేట | 9000711536 |
| 6. సిటి క్లినిక్, జిల్లా హాస్పిటల్ | కింగ్‌కోఠి | 9346251703 |
| 7. సిటి క్లినిక్, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ | నయాపూల్ | 9441540087 |
| 8. సిటి క్లినిక్, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ | సుల్తాన్ బజార్ | 9989888170 |
| 9. సిటి క్లినిక్, నీలోఫర్ హాస్పిటల్ | హైదరాబాద్ | 9848222822 |

# ఆదిలాబాద్ జిల్లా వైద్యసేవల సమాచారము

## ఐ.సి.టి.సి వివరాలు

1. ఐ.సి.టి.సి - మంచిర్యాల
2. ఐ.సి.టి.సి - చెన్నూరు
3. ఐ.సి.టి.సి - కాగజ్ నగర్
4. ఐ.సి.టి.సి - ఆదిలాబాద్
5. ఐ.సి.టి.సి - బిమ్‌పల్లి
6. ఐ.సి.టి.సి. - ఆసిఫాబాద్

## పి.పి.టి.సి.టి సెంటర్‌ల వివరాలు

1. పి.పి.టి.సి.టి - మంచిర్యాల

## ఎ.ఆర్. టి సెంటర్‌ల వివరాలు

1. ఎ.ఆర్.టి సెంటర్ - మంచిర్యాల
2. ఎ.ఆర్.టి సెంటర్ - గోదావరిఖని
3. ఎ.ఆర్.టి సెంటర్ - ఆదిలాబాద్

గమనిక

ఈ కరదీపికకు సంబంధించిన సమాచారము ఏ.పి. సాక్స్, ఐ.ఈ.సి. మెటీరియల్ నుండి సేకరించడమైనది.